# 13th BRICS Summit

September 06, 2021

# 13వ బ్రిక్స్ సదస్సు

సెప్టెంబర్ 06, 2021

1. బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల కూటమికి 2021లో భారత్ ప్రస్తుత అధ్యక్షతలో భాగంగా, 2021 సెప్టెంబర్ 9న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 13వ బ్రిక్స్ సదస్సుకు వర్చువల్ పద్ధతిలో సారథ్యం వహిస్తారు. ఈ సమావేశానికి బ్రెజిల్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ జెయిర్ బోల్సోనారో; రష్యా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ వ్లాదిమిర్ పుతిన్; చైనా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ జి జిన్‌పింగ్; మరియు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ సిరిల్ రాంఫోసా పాల్గొననున్నారు. భారత్ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రెసిడెంట్ శ్రీ మార్కోస్ ట్రాయ్‌జో, బ్రిక్స్ బిజినెస్ కౌన్సిల్ తాత్కాలిక సారథి శ్రీ ఓంకార్ కన్వర్ అలాగే బ్రిక్స్ మహిళా వ్యాపారవేత్తల కూటమి తాత్కాలిక సారథి డా. సంగీతా రెడ్డి తమ పరిశీలనలో ఉన్న రంగాల్లో ఈ ఏడాది వచ్చిన ఫలితాలపై సదస్సు సందర్భంగా నాయకులకు నివేదికలను సమర్పించనున్నారు.

2. ఈ సదస్సుకు 'బ్రిక్స్@15: కొనసాగింపు, స్థిరీకరణ మరియు ఏకాభిప్రాయం కోసం బ్రిక్స్ దేశాల మధ్య సహకారం' అనే థీమ్‌ను ఎంచుకున్నారు. భారత్ తన అధ్యక్షతలో నాలుగు ప్రాధాన్య రంగాలను వివరించింది. బహుళపక్ష వ్యవస్థను సంస్కరించడం, ఉగ్రవాద నిరోధం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీలు) సాధనకు డిజిటల్ మరియు సాంకేతిక సాధనాలను ఉపయోగించడం అలాగే ప్రజా రాకపోకలను పెంపొందించుకోవడం అనేవి వీటిలో ఉన్నాయి. ఈ రంగాలతో పాటు, కోవిడ్-19 మహమ్మారి ప్రభావం అలాగే ఇతర ప్రస్తుత ప్రపంచ మరియు ప్రాంతీయ అంశాలపై కూడా దేశాధినేతలు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

3. బ్రిక్స్ సదస్సుకు ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షత వహించనుండటం ఇది రెండోసారి. అంతక్రితం 2016లో గోవాలో జరిగిన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ ఏడాది బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న తరుణంలోనే బ్రిక్స్ 15వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంటోంది. సదస్సు కోసం నిర్ణయించిన థీమ్‌లో కూడా ఇది ప్రతిబింబించింది.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.